2వ పాఠం                                                                                    అక్టోబరు 4-10

# కృపను బట్టి ఆశ్చర్యము నొందెను

## సబ్బాతు మధ్యాహ్నము                                                                                    అక్టోబరు 4

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : యెహోషువ 2:1-21; సంఖ్యా 14:1-12; హెబ్రీ 11:31; నిర్గమ 12:13; యెహోషువ 9; నెహెమ్యా 7:25.**

**కంఠతవచనం: "విశ్వాసమును బట్టి రాహాబను వేశ్య వేగుల వారిని సమాధానముగా చేర్చుకొనినందున అవిధేయులతో పాటు నశింపకపోయెను" (హెబ్రీ 11:31).**

ఈ పనిని మరలా నేను ఎందుకు చేసితిని? అనే ప్రశ్నను మనలో చాలా మంది వారిని వారు వేసుకొని యుంటారు. చరిత్ర తిరిగి పునరావృతమౌనట్లు మానవ జాతి ప్రత్యేకించి మనమే చేసిన దానిని తిరిగి చేస్తూ ఉంటాము. చేసిన పొరపాట్లనే ఎన్నిసార్లు మనము తిరిగి చేయలేదు.

ఇశ్రాయేలు జనాంగము వాగ్దాన దేశములోనికి ప్రవేశించుటకు రెండవసారి ఒక అవకాశం వచ్చింది. యెహోషువ మరియు ఇశ్రాయేలీయులందరు ఏ సమస్యను వారు ఎదుర్కొనబోవుచున్నారో స్పష్టమైన అవగాహనకు వచ్చారు. అందుచేత యెహోషువ ఇద్దరు వేగులవారిని ఆ వాగ్దాన దేశములోనికి పంపించి ఆ దేశములో ఉన్న రక్షణ వ్యవస్థను గూర్చి నైతిక చర్యలకు వారు ఏవిధముగా సిద్ధపడియున్నారో, ఆ ప్రజలకు నీటి సరఫరా ఏవిధముగా నిర్మింపబడినది, ఎవరైనా శత్రుసైన్యములు వారి దేశము మీద దండయాత్ర చేసిన యెడల ఆ దేశ ప్రజల యొక్క వైఖరి ఏమై యుంటుంది? అనే విలువైన సమాచారము ను సేకరించి తీసుకొని రమ్మని పంపించెను.

ఆ వాగ్దాన దేశమును దేవుడు ఇశ్రాయేలీయులకు అనుగ్రహిస్తానని వాగ్దానము చేసెను గనుక, ఇశ్రాయేలీయుల పక్షమున వారు ఏమీ దిగులు చెందనవసరము లేదు. లేక వారు ఆ దేశమును స్వాధీనపరచుకొనే విషయాలు వారు ఏమీ శ్రమపడవలసిన పనిలేదని కొందరు ఇశ్రాయేలీయులు భావించియుండవచ్చును. అయితే దైవ సంబంధమైన సహాయము వారికి ఉంటుందని హామీ ఇవ్వబడినంత మాత్రాన మానవులు నిర్వహించవలసిన బాధ్యతల నుండి తప్పించబడినారు అనే భావమును కలుగజేయుటలేదు. ఇశ్రాయేలు జనాంగము కానాను దేశము యొక్క సరిహద్దు యొద్ద రెండవసారి నిలువబడి ఏమి సంభవిస్తుందో అని ఎదురు చూస్తున్నారు. వారి ఎదురు చూపులలో ఉన్న ఆశలు చాలా హెచ్చుగా ఉన్నను గతములో ఒకసారి వారు అదే సరిహద్దు యొద్ద గుమిగూడిన సందర్భములో చాలా ఘోరమైన అపజయమనే ఫలితము వారికి ఎదురైనది.

ఈ వారము మనము యెహోషువ గ్రంథములోని రెండు ఆసక్తికరమైన వృత్తాంతములను గూర్చి అన్వేషించి, నేటి మన విశ్వాసమునకు అవి ఏవిధముగా

సంభవించినవో కనుగొనబోవుచున్నాము. మనలను ఆశ్చర్యపర్చుటకు దేవుని యొక్క కృపకు సాధ్యమైనవి అనంతముగా ఉన్నవి.

– అక్టోబరు 11, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును చదువుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **అక్టోబరు 5**

## రెండవ అవకాశం

**యెహోషువ 2:1ని సంఖ్యా 13:1,2,25–28,33; మరియు సంఖ్యా 14:1–12తో కలిపి చదువుడి. వాగ్దాన దేశములోనికి వేగులవారిని పంపించుట ద్వారా వానిని జయించే కార్యక్రమమును యెహోషువ ఎందుకు ఆరంభించెను?**

యెహోషువ ఇద్దరు వేగులవారిని ఏర్పాటు చేసి, షిత్తీములోని నల్లతుమ్మ చెట్ల తోట నుండి పంపించెను (యెహోషువ 2:1) హెబ్రీ భాషలో షిత్తీము ఇశ్రాయేలీయుల చరిత్రలో సంభవించిన రెండు వ్యతిరేక అనుభవములను గూర్చి మనకు గుర్తు చేస్తున్నది.

మొదటిది వేరొక వేగుల వారి వృత్తాంతము (సంఖ్యాకాండము 13 చూడుడి). అందులో కూడా ఇవే విషయాలున్నవి. అనగా వేగులవారిని ఏర్పాటు చేయుట, శత్రుభూభాగములలోనికి ఈ వేగులవారు చొచ్చుకొని పోయి, వారి రహస్యములను సేకరించి, వారు కనుగొనిన విషయాలను వివరించుటకు ఇశ్రాయేలు దండులోనికి తిరిగి వచ్చుట మరియు ఆ వేగులవారు ఇచ్చిన సమాచారము ప్రకారము వారు సరియైన తీర్మానములు తీసుకొనుట అనే విషయాలు ఇమిడియున్నవి.

షిత్తీమునకు సంబంధించిన రెండవ సంఘటన ఏదనగా, బిలాము మాట చొప్పున ధిక్కార ధోరణిలో హేయమైన వ్యభిచారమును, మోయాబీయుల స్త్రీలతో చేయుచు వారి దేవతలను పూజించిరి. ఆవిధముగా ఇశ్రాయేలీయులు విగ్రహారాధన చేయుచు దేవునితో వారు చేసిన నిబంధనను మీరిరి. (సంఖ్యా 25:1–3; సంఖ్యా 31:16) ఈ సందర్భముగా షిత్తీము ఒక భయానకమైన సంఘటనకు మూలముగా నిలిచియున్నది. ఇప్పుడు వాగ్దాన దేశము యొక్క సరిహద్దు యొద్ద మరొకసారి అపజయము పొంచియున్నదా? లేక పురాతన కాలములో చేయబడిన వాగ్దానము నెరవేరకుండా ఎంతో కాలము నుండి వేచియుండగా ఇప్పుడది నెరవేరుతుందా?

**యోహాను 18:16–18, 25–27 మరియు యోహాను 21:15–19 చదువుడి. ఈ వాక్యముల ప్రకారము ఇశ్రాయేలీయులకు ఒక దేశముగా రెండవ అవకాశమును ఇవ్వడము మరియు పేతురుకు ఒక మనిషిగా రెండవ అవకాశమిచ్చుట అనే విషయములోను ఈ రెండు ఉదాహరణల మధ్య ఉన్న సమానమైన విషయాలను గూర్చి నీవేమి కనుగొన్నావు?**

దేవుడు రెండవ అవకాశము లేక అంతకన్నా మించిన అవకాశములను ఇచ్చే దేవుడైయున్నాడు. రెండవ అవకాశమును ఇవ్వడమంటే అది "కృప"యై యున్నదని బైబిలు చెప్పుచున్నది. మనము అర్హులము కాకపోయిన కేవలం మనము స్వీకరించడమే చేయవలసిన పనియైయున్నందున దానినే కృప అని పిలుస్తున్నాము. బైబిలు బోధలలో కృప అనే

అంశముతో నింపబడియున్నది. (రోమా 5:2; ఎఫెసి 2:8; రోమా 11:6తో పోల్చి చదువుడి.) దేవుడు ఎంతో కనికరముతో ప్రతి ఒక్కరికి నూతన అవకాశమును సాధ్యపర్చుచున్నాడు. (తీతు 2:11–14) దేవుడనుగ్రహించు ఆ కృపను పేతురు న్యాయముగా అనుభవించి, ఆ కృపలోనే ఎదగమని క్రైస్తవ సంఘమును బ్రతిమలాడుచున్నాడు (2పేతురు 3:18). దాని ప్రకారము మనకు రెండవ అవకాశమే కాక ఎన్నో అవకాశాలు దేవుడిచ్చాడు. మనము పొందుకొనుట లేదా? పొందియుండకపోతే ఎక్కడ ఉండెడివారము?

కానాను దేశములోనికి ఇశ్రాయేలీయులు ప్రవేశించుటకును, పేతురు యేసును ఒప్పుకొనకుండా, ఆయన ఎవరో తెలియదని బొంకినప్పుడు ఇవ్వబడిన రెండు అవకాశములను గూర్చి ఆలోచించుడి. అవసరమైనచో ఆ కృపను ఏవిధంగా ఇతరులకు అందించగలము?

## సోమవారం అక్టోబరు 6

## ఊహించని స్థలములలో విలువ కలిగి యుండుట

**యెహోషువ 2:2–11; హెబ్రీ 11:31; మరియు యాకోబు 2:25 చదువుడి. రాహాబును గూర్చి ఈ వాక్యాలు ఏమి బోధించుచున్నవి?**

ఇశ్రాయేలీయుల యొద్ద నుండి ఇద్దరు గూఢచారులను కాపాడుటకు ఒక అబద్ధము రాహాబు యొక్క వృత్తాంతమునకు కేంద్ర బిందువైయున్నది. ఆమె చెప్పిన అబద్ధమును బట్టి ఆ సమాజము పాపములో ఎంత లోతులకు దిగజారిపోయినదో మనము అర్ధము చేసుకొనవచ్చును. పాపములో అంతగా దిగజారిపోయిన సమాజము కాబట్టే దేవుడు తన తీర్పును ప్రకటించెను (ఆది 15:16; ద్వితీయో 9:5; లేవీ 18:25–28) అదే సమయములో నూతన నిబంధన రాహాబు యొక్క విశ్వాసమును మెచ్చుకొనినను, రాహాబు చేసిన పనియంతటిని నూతన నిబంధన బలపరచినట్లుగాని, ఆమె చెప్పిన అబద్ధము న్యాయమే అని సమర్ధించినట్లు ఎక్కడ ఉదాహరింపబడలేదు.

రాహాబు ఒక అవినీతికరమైన సంప్రదాయమునకు కట్టుబడియుండకుండా వేగులవారితో ఆమె చేతులు కలిపి తన యొక్క విశ్వాసమును కనుపరచుకొనినట్లు హెబ్రీ 11:31 వివరిస్తుంది. ఇశ్రాయేలీయులు పంపిన ఇద్దరు వేగులవారికి ఆశ్రయమిచ్చి, తిరిగి వారు క్షేమముగా ఆ ప్రాంతమునుండి తప్పించుకొనే క్షేమకరమైన మార్గమును ఆమె వారికి సూచించిన విధానమును యాకోబు 2:25లో క్రియల మూలమున ఆమె నీతిమంతురాలుగా ఎంచబడెను అని సాక్ష్యమిచ్చెను. రాహాబు యొక్క వ్యక్తిగత పాపపు జీవిత విధానము సమాజములో పాతుకుపోయిన అవినీతికరమైన సంస్కృతి వంటి పరిస్థితుల మధ్య ఉన్న రాహాబులో రక్షింపబడుటకు యోగ్యమైన విశ్వాసము ఉన్నట్లు దేవుడు తన కృపలో చూచెను. ఆమె చేసిన కార్యములను దేవుడు ఎన్నడూ మెచ్చుకొనలేదు గాని, ఆమెను రక్షించుటకు దేవుడు ఆమెలో ఉన్న మంచిని మరియు విశ్వాసము ద్వారా బయలుపరచిన క్రియలను దేవుని ప్రజలలో ఉండుట ఆశీర్వాదకరమని ఆమె తీసుకున్న నిర్ణయమును బట్టి, ధైర్యమును బట్టి ఇతరులకు రక్షణ అందించే ఒక ప్రతినిధిగా, ఇశ్రాయేలీయుల

యొక్క దేవుని ఆమె ఎన్నిక చేసుకున్నందుకు దేవుడు రాహాబుకు విలువనిచ్చెను.

అక్కడ జరుగుచున్న సంఘటనలను చూచినప్పుడు రాహాబు ఈ విధముగా ప్రకటించెను. "మేము వినినప్పుడు మా గుండెలు కరగిపోయెను. మా దేవుడైన యెహోవా పైన ఆకాశమును, క్రింద భూమి యందును దేవుడే మీ యెదుట ఎట్టి మనుష్యులకైనను ధైర్యమే మాత్రమును ఉండదు". (యెహోషువ 2:11) యావెహ్, యెహోవా దేవుడే నిజమైన మరియు ఏకైక దేవుడని ఒక కానాను దేశపు స్త్రీ గుర్తించుట చాలా భావ గర్భితమైన విషయమే. ముఖ్యముగా ఆమె నివాసముంటున్న గృహము యొద్ద నుండే ఆమె పూజిస్తున్న అన్య దేవతలు సూర్యచంద్ర నక్షత్రములకు చెందినవని వాటికి ప్రార్ధనలు చేయుచున్న స్థలములోనుండి యెహోవా నిజమైన దేవుడని ఆమె నమ్ముట సామాన్యమైన విషయము కాదు.

యెహోవా ఒక్కడే ఆరాధింపబడుటకు యోగ్యుడు అనే సందర్భములో రాహాబు యొక్క పేరు మొదటిగా పేర్కొనబడింది. (నిర్గమ 20:4; ద్వితియో 4:39; ద్వితియో 5:8) ఇశ్రాయేలీయుల దేవుడే నిజమైనవాడని ఆమె నమ్మి ఎంచుకొనెను. ఎరికో పట్టణము మీదికి రాబోయే తీర్పునకు, దేవుని సార్వభౌమాధికారమునకు మధ్య ఉన్న సంబంధమును ఆమె అర్ధము చేసుకొని ఇశ్రాయేలీయుల దేవుడే నిజదేవుడని ఆమె ఒప్పుకొనెను.

దేవుడు తెచ్చే తీర్పును బట్టి ఆమె ముందు రెండు అవకాశములున్నవి. దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసి మరణించుట, లేదా విశ్వాసము ప్రకటించి ఆయనకు విధేయురాలై బ్రతుకుట. రాహాబు దేవుని ఎన్నిక చేసుకొని యెరికో ప్రజలకు మాదిరిని చూపించెను. ఈ వృత్తాంతము ద్వారా దేవునికి విధేయత చూపాలని అర్ధమగుచున్నది.

**మంగళవారం** **అక్టోబరు 7**

## నూతన రాజ భక్తి

**యెహోషువ 2:12-21 మరియు నిర్గమ 12:13,22,23 చదువుడి. వేగుల వారికిని మరియు రాహాబునకు మధ్య సంభవించిన ఒప్పందము అర్ధము చేసుకొనుటకు నిర్గమ కాండములోని వాక్యాలు మీకెట్లు సహాయపడుతున్నాయి?**

రాహాబు చేసుకున్న ఒప్పందము చాలా స్పష్టముగానే ఉన్నది. ప్రాణమునకు ప్రాణము ఉపకారమునకు ఉపకారము. "చెసడ్" అనే మాట (యెహోషువా 2:12) ప్రేమ గల దయకు చాలా లోతైన అర్ధమున్నది. ఇతర భాషలలో ఆ భావమును ఒక్క పదములో వివరించుట కష్టము. ఆ మాట ప్రాథమికముగా 'నిబంధన విధేయతకు సంబంధించినదై యుండినను, విశ్వాస్యత కనికరము, కృప, ఉపకార బుద్ధి మరియు దయ వంటి అర్ధములను ఆ పదము కలిగియున్నది.

రాహాబు యొక్క మాటలు ద్వితియో 7:12లో వున్న భావమును జ్ఞాపకమునకు తెచ్చుచున్నవి. అందులో యావెహ్ (యెహోషువ దేవుడు) తానే స్వయముగా ఇశ్రాయేలీయులతో చేసుకొనిన నిబంధనను జ్ఞాపకము చేసుకుంటాను లేక నెరవేర్చెదను అని సెలవిచ్చెను.

"మీరు ఈ విధులను విని వాటిని అనుసరించి నడుచుకొనిన యెడల నీ దేవుడైన యెహోవా తాను నీ పితరులతో ప్రమాణము చేసిన నిబంధనను నెరవేర్చి నీకు కృప చూపును" (ద్వితీయో 7:12).

ఇక్కడ ఆసక్తిని కలిగించే విషయమేమిటంటే అదే అధ్యాయము అనగా ద్వితియో 7 కనానీయుల మీద నిషేధమును (బెర్రెమ్) విధించెను. ఇక్కడ ఒక కనానీయురాలైన రాహాబు నిషేధమును ఎదుర్కొనుచున్న వారిలో ఉన్న స్త్రీ. ఆమె కనుపరచిన నూతన విశ్వాసమును బట్టి కేవలం ఇశ్రాయేలీయులకు మాత్రమే వాగ్దానము చేయబడిన దీవెనలను కోరుకొనుచున్నది కాబట్టి దాని ఫలితముగా ఆమె రక్షింపబడినది.

వేగుల వారు రాహాబుతో మాట్లాడిన సందర్భములో వారికి మొదటగా కనిపించిన దృశ్యము మహా నిర్గమము సమయములో ఇశ్రాయేలీయులు పాల్గొనిన 'పస్కా' వారి గమనములోనికి వచ్చెను. అక్కడ ఆ సమయములో ఇశ్రాయేలీయులు జ్యేష్ట కుమారుడు మరణము నుండి సంరక్షించబడాలంటే వారు వారి గృహముల లోపలనే ఉండి వారి ద్వార బంధముల మీద నిలువు కమ్ముల మీద వధింపబడిన గొఱ్ఱెపిల్ల రక్తమును ప్రోక్షింపవలెను. "మీరున్న యిండ్ల మీద ఆ రక్తము మీకు గురుతుగా ఉండును. నేను ఆ రక్తమును చూచి మిమ్మును నశింపచేయక దాటిపోయెదను. నేను ఐగుప్తు దేశమును పాడుచేయుచుండగా మిమ్ము సంహరించుటకు తెగులు మీ మీదికి రాదు" (నిర్గమ 12:13, నిర్గమ 12:22,23 చదువుడి).

ఇశ్రాయేలు ప్రజలు ఆ సమయములో విధేయత చూపించుట ద్వారా వారి యొక్క విశ్వాసమును రుజువు చేసుకొనవలెను. క్రీస్తు రక్తము యొక్క అర్హతను బట్టి రక్షింపబడాలని కోరుకున్నవారందరు, వారి రక్షణను సురక్షితముగా కాపాడుకొనవలెనంటే వారు కూడా చేయవలసిన పని ఒకటి ఉన్నది. అనగా రక్షణను కాపాడుకొనుటకు వారు నిర్వహించవలసిన బాధ్యత కూడా ఉన్నది. ఆజ్ఞాతిక్రమము వలన సంభవించిన శిక్ష నుండి కేవలం క్రీస్తు మాత్రమే మనలను విమోచించగలడు కాబట్టి ఆ పాపము నుండి మనము తొలగిపోయి క్రీస్తుకు విధేయత చూపించవలెను. మానవులు విశ్వాసము ద్వారానే రక్షింపబడుదురు. క్రియల వలన రక్షింపబడరు. అయినప్పటికి అతని విశ్వాసమును అతని క్రియల ద్వారా చూపించవలెను" –ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 279.

ఇశ్రాయేలీయుల విషయములో దేవుని యొక్క మరణ దూత నుండి కాపాడబడుటకు రక్తము ఒక గురుతుగా చూపించిరి. ఐగుప్తులో ఏర్పడిన చివరి తెగులునుండి ఇశ్రాయేలీయులు ప్రాణములను దేవుడు కాపాడినట్లు, రాహాబును ఆమె కుటుంబ సభ్యులను కాపాడవలెను. ఈ రెండు వృత్తాంతాల ద్వారా ఏ శక్తివంతమైన వర్తమానాలను కనుగొనగలము? వాటినుండి ఎటువంటి సువార్త పాఠాలను పొందగలము?

బుధవారం అక్టోబరు 8

## పొసగని విలువలు

**యెహోషువ 9:1-20 చదువుడి. రాహాబు వృత్తాంతము మరియు గిబియోను నివాసుల మధ్య ఉన్న వృత్తాంతముల మధ్య ఉన్న పోలికలు మరియు వ్యత్యాసములు ఏమిటి? అవి ఎందుకు అర్థవంతముగా ఉన్నవి?**

కనానీయుల రాజులు సాధారణముగా చిన్న చిన్న పట్టణాలను పరిపాలించేవారు. వారికి పెద్ద పెద్ద రాజ్యాలు లేవు. అందుచే వారందరు ఇశ్రాయేలీయులకు వ్యతిరేకముగా జన సంకీర్ణ రాజ్యముగా ఏర్పడాలనే తీర్మానమునకు వచ్చినట్లు యెహోషువ గ్రంథములోని ఈ అధ్యాయము వివరించుచున్నది. అయితే కనానీయులందరు ఒక సంకీర్ణ రాజ్యముగా ఏర్పడాలనే తీర్మానమునకు విరుద్దముగా గిబియోను నివాసులు ఇశ్రాయేలీయులతో ఒక ఒడంబడికను కుదుర్చుకొని వారితో కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారు.

ఇశ్రాయేలీయులను ఒక ఒడంబడికలోనికి మోసపూరితముగా నడిపించుటకు గిబియోనీయులు ఒక విదేశమునుండి వచ్చిన రాయబారులవేషములో వచ్చి ఇశ్రాయేలీయులతో సంప్రదింపులు మొదలుపెట్టారు. ద్వితియో 20:10-18 ప్రకారము చూస్తే కనానీయులకును మరియు వాగ్దాన దేశమునకు వెలుపల జీవించిన ప్రజలకును మధ్యన ఒక వ్యత్యాసమును కలుగజేసెను.

"కపటముగ లేక జిత్తుల మారిగా" అనే పదమును చాలా చిత్తశుద్ధితో జ్ఞానయుక్తముగా ''వ్యవహరించారు'' అనే భావము వచ్చేవిధముగా ఒక సానుకూలపదముగా తర్జుమాచేయవచ్చును. (సామె 1:4; సామె 8:5,12) లేక అపకారము చేయాలనే ఉద్దేశమును అంతరంగికముగా దాచిపెట్టుకొని ఒక వ్యతిరేక భావము నిచ్చే విధముగా కూడా తర్జుమా చేయవచ్చును. (నిర్గమ 21:14; 1సమూ 23:22; కీర్తన 83:3) గిబియోను నివాసుల విషయానికి వస్తే ఇశ్రాయేలీయుల నాశనమును ఎక్కువగా కోరుకొనకుండా అబద్ధములతో ద్రోహముతో కూడిన వారి ప్రణాళికను రహస్యముగా అమలుపరచెను.

గిబియోను నివాసుల రాయబారులు రాహాబు మాట్లాడినట్లుగానే మాట్లాడియున్నారు. ఆ ఇరువర్గాల వారు ఇశ్రాయేలు దేవుని యొక్క మహాశక్తిని గుర్తించారు. ఇశ్రాయేలీయుల విజయము మానవ ప్రయత్నము ద్వారా సంభవించినది కాదు అని వారు గుర్తించారు. ఇతర కనానీయులవలె రాహాబు మరియు గిబియోను నివాసులు యావెహ్, యెహోవా దేవుడు కానాను దేశమును ఇశ్రాయేలీయులకు వాగ్దానము చేసినందుకు ఆయనకు విరోధముగా తిరుగుబాటు చేయలేదు. కానాను ప్రాంతములో ఉన్న ఆయా దేశములను యెహోవా దేవుడే స్వయముగా ఇశ్రాయేలీయులకు అపకారము తలపెట్టకుండా తరిమి వేస్తున్నాడని వారు అంగీకరించారు. ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయులు విమోచింపబడుట, వారు పొందిన విజయములు షిహోన్ మరియు ఓగు మీద వారి విజయములను బట్టి రాహాబు మరియు గిబియోనీయులు ఇశ్రాయేలు దేవునికి ఉద్దేశపూర్వకముగా లొంగిపోయిరి. అయితే రాహాబు వలె సంపూర్ణముగా దేవునికి లొంగిపోకుండా గిబియోనీయులు న్యాయము నుండి తప్పుకొనే మోసకరమైన రీతిలో ప్రవర్తించిరి.

ఇటువంటి సందర్భాలలో దేవుని యొక్క చిత్తమును నేర్చుకొనుటకు మోషే ధర్మశాస్త్రములో అవకాశము ఏర్పరచబడెను (సంఖ్యా 27:16-21) గిబియోనీయులు మోసపూరితముగా ఇశ్రాయేలీయులతో ఒడంబడిక చేసుకొనక ముందు యెహోషువ యెహోవా దేవునిని సంప్రదించి యుండవలసినది.

మన రాజ్య వ్యవస్థాపకులు మరియు క్రైస్తవ నాయకులెవరైనా మొదటగా దేవుని యొక్క చిత్తమును కనుగొనవలసిన ప్రాథమిక బాధ్యత వారిపై ఉన్నది. (1దినవృ 28:9; 2దినవృ 15:2; 18:4; 20:4) ఆ బాధ్యతను నిర్లక్ష్యము చేయుట వలన కొన్ని సందర్భాలలో ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమును స్వాధీనపరచుకొనే పోరాటములలో కొన్ని ఒడిదుడుకులు ఎదురైనవి.

**బైబిలుకు సంబంధించిన విలువల విషయములో ఘర్షణ వాతావరణము ఏర్పడిన యెడల ఏవిధముగా ఆ సమస్యను ఎదుర్కొన్నారు?**

## గురువారం — అక్టోబరు 9

## ఆశ్చర్యకరమైన కృప

**యెహోషువ 9:21-27 చదువుడి. యెహోషువ నిర్ణయించిన తీర్పులో న్యాయముతో కృప ఏవిధముగా జత చేయబడెను?**

.......................................................................................................

గిబియోనీయులపై ఇశ్రాయేలీయులు దాడి చేయాలనుకొనినను సర్వ సమాజము యొక్క నాయకులు ప్రమాణపూర్వకముగా చేసుకొన్న ఒడంబడిక ప్రకారము ఆ నాయకులు ఇశ్రాయేలీయులను అనుమతించి యుండెడివారు కాదు. ఒక ఒడంబడికను చేసుకున్నపుడు అందులో నేరపూరితమైన ఆలోచనలు మరియు తప్పుడు విధానములు అమలు చేయడమనే సమస్యలు లేనంత కాలము ఆ ఒడంబడిక కొనసాగవలసి యున్నది (న్యాయాధి 11:29-40) ఆ ఒడంబడిక ప్రకారము ఎవరైనా వ్యక్తిగతముగా ఒకరిద్దరికి అన్యాయము జరిగినను ఆ ఒప్పందము వారి మీద అధికారము కలిగియుంటుంది.

పాతనిబంధన గ్రంథములో ఒక ఒడంబడికలోనికి ప్రవేశించకపూర్వకము దాని విషయమై వివేకముగా ఆలోచించి ఒక్కసారి ఒడంబడిక చేసుకొనిన తరువాత నష్టము కలిగినను మాట తప్పక దానిలో ఉన్న విలువలను గౌరవించవలెను (కీర్తన 15:4; కీర్తన 24:4; ప్రసంగి 5:2,6) యెహోవ దేవుని నామములో ఒడంబడికను చేసుకున్నారు కాబట్టి నాయకులు దాని మార్చుటకు వీలులేకపోయినది.

ఇశ్రాయేలు నాయకులు ప్రమాణపూర్వకముగా ఒప్పందమును చేసుకున్నారు గనుక వారి భవిష్యత్తు గిబియోనీయులతో రద్దు చేసుకొనుటకు వీలులేని ఒడంబడికతో బంధింపబడెను. నిజానికి గిబియోనీయులను దేవుని ఆలయమునకు అవసరమైన కట్టెలను కొట్టుకొని తెచ్చే వారు గాను, నీరును తోడుకొని వచ్చే వారి గాను నియమించబడుట వలన (యెహోషువ 9:23) గిబియోనీయులు దేవుని ఆరాధించే సమాజముగా ఉన్న ఇశ్రాయేలీయులలో నుండి వేరు చేయలేని భాగముగా ఏర్పడినారు. ఇశ్రాయేలు యొక్క

నాయకులు గిబియోనీయులకు కొన్ని బాధ్యతలు నియమించినందున (యెహోషువ 9:21) యెహోషువ ఇచ్చిన తీర్పు ప్రకారము, గిబియోనీయులకు ఇశ్రాయేలు నాయకులు ఇచ్చిన శాపము ఊహించని రీతిలో ఒక దీవెనకరముగా మారినది (2సమూ. 6:11తో పోల్చి చూడుడి).

అటు తరువాత సంభవించిన చరిత్ర ప్రకారము చూచినచో గిబియోనులు ఉన్నతమైన మతపరమైన ఆధిక్యతలను ఆ పట్టణవాసులతో సమానముగా అనుభవించుటే కాకుండా వారు దేవుని ప్రజల యెడల చూపించిన గౌరవ మర్యాదలను బట్టి ఎంతగానో హెచ్చించబడినారు. ఆ దినమున చేసిన ఒడంబడిక ప్రకారము కొన్ని తరముల తరువాత ఇశ్రాయేలీయులు బబులోను దాస్యము నుండి తిరిగి కానాను దేశమునకు వచ్చినపుడు ఆ గిబియోనీయులే వారిని ఆదరించి యెరూషలేము పట్టణము యొక్క పునః నిర్మాణ కార్యక్రమములో సహకరించి సహాయము అందించారు. (నెహెమ్యా 7:25) వారి క్రియలు శాశ్వత ప్రాతిపదికన నిలిచియున్నవి. అయితే అదంతా దేవుని కృపను బట్టియే వారి యెడల ఆ విధముగా సంభవించెను.

చివరికి ఏది ఏమైనా గిబియోను రాయబారులు వారి గుర్తింపును తెలియపరచి రాహాబు వలె ఇశ్రాయేలీయుల దయను కోరియున్నారా? ఆ విషయము మనకు తెలియదు గాని గిబియోనీయులు సంహరింపబడకుండా దేవునిని సంప్రదించియుంటారని అనుకొనవచ్చును. పాపులను శిక్షించాలనేది దేవుని ముఖ్య లక్షణము కాదు గాని, వారు మారుమనస్సు పొందిన యెడల దేవుడు తన కృపను వారికి అనుగ్రహించును (యెహె 18:23; 33:11తో పోల్చి చదువుడి). గిబియోనీయులు చేసిన మోసపూరితమైన ప్రయత్నము దేవుని కృప కొరకు, ఆయన న్యాయమైన దయ కలిగిన తీర్పునకు ప్రాధేయపడినట్లుగా కనిపిస్తుంది. (ఆది 15:16) గిబియోనీయులు దేవుని సార్వభౌమాధికారమును గుర్తించిన దానిని బట్టి వారు తిరుగుబాటు చేయక సమాధానమునే కోరుకొనెను గనుక, విగ్రహారాధనను వీడి నిజమైన దేవునినే ఆరాధించుటకు వారి అంగీకారమును తెల్పుట వలన దేవుడు వారి విన్నపమును నెరవేర్చెను.

**శుక్రవారం** **అక్టోబరు 10**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ 'పితరులు మరియు ప్రవక్తలు' నుండి 'యోర్దాను దాటి వెళ్ళుట' పుటలు 482, 483 చదువుడి.

రాహాబు మరియు వేగులవారి యొక్క వృత్తాంతముల తరువాత యేసు యొక్క వంశావళి వెలుగులోనికి తీసుకొని రావలసిన పరిస్థితి ఏర్పడే వరకు రాహాబును గూర్చి పాతనిబంధన ఏమియు ప్రస్తావించకుండా నెమ్మదిగా ఉన్నది. యూదయ గోత్రమునకు చెందిన సల్మాన్‌కు భార్యయైన తరువాత బోయజుకు ఆమె తల్లియాయెను. యేసు యొక్క వంశావళిలో పేర్కొనబడిన ప్రత్యేకముగా గమనించవలసిన వేరొక స్త్రీయైన రూతుకు ఆమె (రాహాబు) అత్తగారైనట్లు (మత్తయి 1:5ను రూతు 4:13,21తో పోల్చి చూడుడి) కనిపిస్తుంది.

పూర్తిగా నాశనము చేయబడునని ప్రకటింపబడిన యెరికో పట్టణమునకు చెందిన వేశ్య, దేవునియందు ఆమెకున్న విశ్వాసము ద్వారా మెస్సీయ్యాకు మూల పురుషుడైన దావీదు యొక్క రాజవంశ సంబంధమైన వరుస క్రమములో ఒక ప్రాముఖ్యమైన స్త్రీగా జత చేయబడినది. దేవుని యందు ఆవగింజంత విశ్వాసమున్నను ఆయన వారి జీవితాలలో ఇటువంటి కార్యములను సఫలము చేయును (మత్తయి 17:20; లూకా 17:16).

దేవుని దైవత్వమునకున్న అధికారమును గుర్తించిన వారు వ్యభిచారులైనప్పటికి వారి యెడల దేవుని కృప ఏవిధముగా పనిచేస్తుందో తెలుసుకొనుటకు మారుమనస్సు పొందిన రాహాబు జీవితము ఒక ఉదాహరణ మాత్రమే కాదు, ఇంకను ఆ దేశములో లెక్కింప శక్యముగానంత మంది విగ్రహారాధన జీవిత విధానము విడిచి పెట్టి ఇశ్రాయేలీయులతో ఐక్యమైపోయి వారితో చేసుకొనిన నిబంధన దీవెనలను పంచుకున్నారు.

ప్రజలు ఏ దేశమునకు చెందిన వారు, వారి తెగలేక కులము వంటి తారతమ్యములను దేవుడు పరిగణలోనికి తీసుకొనడు. ఆయన మానవ జాతినంతటిని సృష్టించినటువంటివాడు. సృష్టి ద్వారా సమస్త మానవులు ఒక్క కుటుంబమునకు చెందినవారే. మరియు విమోచనము ద్వారా కూడా అందరూ ఒక్కటే. ఆయన దృష్టిలో మనుష్యుల మధ్య ఉన్న అడ్డుగోడలను, విభజనను నిర్మూలించుటకే క్రీస్తు ఈ లోకములోనికి వచ్చెను. మందిరము యొక్క అన్ని ఆవరణములను తెరచి యుంచుట ద్వారా దేవుని చేరుకుటకు ప్రతి ఆత్మకు లభించును. ఆయన ప్రేమ ఎంతో విశాలమైనది లోతైనది సంపూర్ణమైనది. అది అన్ని చోట్లకు చొచ్చుకొని వెళ్ళగలదు. సాతాను యొక్క మోసములకు బలైపోయిన వారిని వాగ్దానమనే రంగుల వలయముతో కప్పబడియున్న దేవుని సింహాసనము యొద్దకు క్రీస్తు వారిని నడిపించును. క్రీస్తునకు యూదుడనియు లేక గ్రీకు దేశస్తుడనియు, బానిసనియు లేక స్వతంత్రుడనే తేడాలు లేవు" ఎలెన్ జి వైట్, ప్రవక్తలు మరియు రాజులు, పుట 369, 370.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. "రెండవ అవకాశము' అనే అంశమును ఇతరులకు ఏవిధంగా అందించగలము అనే దానిపై మీ తరగతి అంతయు చర్చించండి. ఉదా: ఒక స్త్రీ బాధిత బాంధవ్యములో కొనసాగవలసి వస్తుంది. ఆ విషయములో సరియైన సమతుల్యత ఎట్లు కనుగొనగలము?
2. రాహాబును విశ్వాసికి 'ఒక మాదిరి' అనే దృక్పథముతో చర్చించుడి. అటువంటి వారి జీవిత విధానములను ఖండించకుండా వారు కనుపర్చే విశ్వాసమును ఎట్లు సమర్ధించగలము?
3. ఒక ప్రయోగాత్మకముగా యెహోషువ న్యాయమును మరియు దయను కలిపి గిబియోనీయులలో సమస్యను పరిష్కరించెను. ఈ రెండింటిని ఏవిధముగా కలిపి చూడగలము?

❋✶❋